

# చేతికి చిక్కని దొకటి

ఐ.వి. నరసింహం

**ఒక్కోసారి** బాగానే మాట్లాడుతుంది మా అమ్మ. ఒక్కోసారి మాత్రం చాలా భయంకరమైన నిజాలు చెప్తుంది.

అమ్మ చెప్పిన ఎన్నో కథలకు, విశేషాలకు నాకు భయముండేది కాదు. దయ్యాలన్నా భూతాలన్నా గాలి వానలన్నా భూకంపాలన్నా నా కే మాత్రం భయం లేదు. కానీ అమ్మ అప్పుడప్పుడు ఆకలి కథలు చెప్తుంది. ఆ ఆకలికి ఎంతమంది చచ్చిపోతారో చెప్తుంది. అదిగో, ఆ కథలంటేనే నాకు చచ్చేంత భయం!

నా పేరు చిట్టి. పదేళ్లదాన్ని. మా అయ్య పేరు పోతయ్య. చింపిరి జుట్టు, బాగా పెరిగిన గడ్డం, ఎర్ర జీరలు కలిగిన కళ్లు, మాసిన గుడ్డలతో పిచ్చివాడిలా ఉంటాడు.

ఊరందర్నీ మా అయ్య ఆ రూపంతో సంతోషపరుస్తూ ఉంటాడు. తప్పతాగి వచ్చి రాని పాటలు, పద్యాలతో కేకలు వేస్తూ పిచ్చి గంతులు వేస్తూంటే చాలామంది జనం తనచేత మళ్లీ మళ్లీ ఆ పాటలు పాడిస్తూ తెగ సంబరపడిపోతారు. ఆ తాగుడుకు అలవాటు పడే అయ్య - మా గురించి, మా బతుకుల గురించి పట్టించుకోవటం మానేశాడు.

అయ్య ప్రతిరోజూ తెల్లవారేసరికి ఏదో ఊరు వెళ్లి ములంకాడలో, నల్ల జీడివళ్లో, జాంకాయలో, కరివేపాకో తెస్తాడు. ఏమీ లేకపోతే అరటివళ్లన్నా తెచ్చి, వాటిని ఊళ్లో చిల్లరగా అమ్ముతాడు. ఆ వచ్చిన డబ్బులతో పీకలదాకా తాగుతాడు.

అయ్య పద్ధతి నచ్చక అమ్మ అడ్డుపడితే ఎముక లిరగతంతాడు. ఇంట్లో గంజి నీళ్లు లేకపోయినా, అమ్మ ఎదురు సమాధానం చెప్పినా ఒళ్లు హూనం చేస్తాడు. అయ్య ఇంట్లో ఉన్నంతసేపూ మా ఇంట్లో తుఫానున్నట్టే!

అక్కనూ, నన్నూ అమ్మనూ అలా ఆకలి బాధకు గురిచేస్తున్న మా అయ్యని నేను పీక పిసికి చంపేయాలని చాలాసార్లు ప్రయత్నించాను.

అదేమిటో గానీ, సరిగ్గా నే నలా అనుకున్నప్పుడే అయ్య ఓ ఐదు రూపాయలు మా అమ్మ చేతిలో పెట్టి అన్నం వండమంటాడు. దాంతో నాకు కోపం పోయి అయ్య మీద జాలి పుట్టుకొస్తుంది. అలాంటి జాలి, కోపాల మధ్య నేనూ, అక్క, అమ్మ బతికేస్తున్నాం.

ఇకపోతే మా నలుగురికీ ఆ ఊరితో చాలా సంబంధ ముంది. ఆ ఊరికే మాతో పని లేనట్టుంది. అందుకే ఆ ఊళ్లో మా ఇల్లు ఓ చిన్న మామిడి తోటకు దగ్గరగా ఓ చీకటి జాగాలో ఎవరి దృష్టినీ ఆకర్షించలేని చిరుగుడిసెగా బిక్కుబిక్కుమంటూ ఉంటుంది.

ఆ రోజు మంగళవారం.


మా ఊళ్లో అమ్మవారి పండగ. మూడేళ్ల కో సారి తప్పనిసరిగా చేయాల్సిన పండగ - ఆ రోజు మళ్లీ జరుగుతోంది.

ఊరంత చాలా అందంగా ఉంది. ఎంతో అలికిడిగా ఉంది. మా ఊరి జనానికి మరో రెండు వంతుల జనం పక్కపక్క ఊళ్ల నుండి వచ్చారు.

ఎండు గడ్డితో ఓ పొడవాటి తాడు తయారుచేసి ఆ తాడుకి మధ్య మధ్య కొబ్బరి పువ్వులు, కాయలు, అరటిపళ్లు, ఎర్ర దుంపలు, జీడిపళ్ల వంటివి కట్టి ప్రతి ఇంటి ముందూ తోరణా లున్నాయి. ఆ తోరణాలను దాటుకుంటూ సాయంత్రం అమ్మవారు పురవీథుల్లో ఊరేగుతుంది. అప్పుడు మాత్రం ఊరు ఊరంతా బ్యాండ్‌మేళాలతో, కోయ డ్యాన్సులు, పులి వేషాలు, చెక్క భజనలు, సాము గరడీలు, బిళ్ల వేషాలతో ఓ పెద్ద తీర్థంలా ఉంటుంది.

అంత అందమైన వాతావరణంలో నాకూ అందరు పిల్లల్లా ఉల్లాసంగా తిరగాలనే ఉంది. కానీ మా అయ్య చూశాడంటే నాకు చావు దెబ్బలు తప్పవు!

గతరాత్రి అమ్మకీ, అయ్యకీ పెద్ద తగవే జరిగింది. ఆ తగవులో అమ్మ ఏదో ఎదురు సమాధానం చెప్పిందని అయ్య రెచ్చిపోయి, అమ్మ జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టాడు. అలా కొడుతూ




అమ్మ నడుంమీద ఓ పెద్ద కర్రతో బాదాడు. ఆ దెబ్బకు అమ్మ "అమ్మో!" అంటూ నేల కూలిపోయింది. నేనూ, అక్కా అమ్మ దగ్గరకు చేరి బావురుమని ఏడ్చాం. ఆ తరువాత మా అయ్య బండబూతులు తిడుతూ మరో దెబ్బ కొట్టబోతుంటే, మా అక్క లేచి, ఆ కర్రతో మా అయ్య తల మీద కొట్టింది. దాంతో అయ్యకి మత్తు వదిలిపోయినట్లయింది. ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు.

మేం ముగ్గురం ఆ రాత్రంత ఏడ్చి ఏడ్చి ఆకలితో పడుకుండిపోయాం.

అమ్మ, అక్క ఆకలికీ, అలాంటి తగవులకీ అలవాటు పడిపోయారు. నేను మాత్రం తగవులకు తట్టుకున్నా ఆకలికి తట్టుకోలేను. అందుకే అర్ధరాత్రి వేళ లేచి కూర్చున్నాను. మరో పది నిముషాల తరువాత మెల్లగా నిలబడి ఇల్లంతా తిరిగాను.

ఇల్లంతా కుండ పెంకులతోనూ, చింకి గుడ్డలతోనూ, చేతి గాజుల పెంకులతోనూ నిండిపోయింది. గూట్లో ఓ మూల బిక్కుబిక్కుమంటూ అంతవరకూ వెలుగుతున్న దీపం కిరసనాయిలు లేక అప్పుడే ఆరిపోయింది.

సరిగ్గా అప్పుడే నా కో విషయం జ్ఞాపకానికి వచ్చింది. ఒకసారి నేను, "అమ్మా! పిల్ల లెలా పుడతారే!" అంటే, అమ్మ, అయ్య సంతోషంగా ఉన్నప్పుడు పుడతారని చెప్పింది. ప్రతిరోజూ ఏడిపిస్తున్న మా అయ్య మేం పుట్టడానికి అమ్మని సంతోషపెట్టాడంటే ఎందుకో నేను నమ్మలేకపోయాను. ఆ ఇంటి వాతావరణం చూసి నాకు అయ్య మీద రోత పుట్టింది.

ఇల్లంతా చీకటి! నా కా క్షణంలో ఆకలితోపాటు కొంచెం భయం కూడా కలిగింది. ఆకలికి ఎలాగూ ఇంట్లో రెండు మెతుకులు దొరకవు. కొంచెం మంచినీళ్లన్నా తాగుదామంటే ఆ చీకటిలో కనిపించటంలేదు.

దండానికి వేలాడే కొన్ని గుడ్డ ముక్కలు చేతికి తగిలాయి. అవి తీసి ఉండలా చుట్టి తల కింద పెట్టుకుని ఏడుస్తూ పడుకుండిపోయాను.

తెల తెల్లగా తెల్లవారింది.

రాత్రి వెళ్లిపోయిన మా అయ్య ఓ మూట కరివేపాకుతో మా ఇల్లు చేరాడు.

అయితే ఒక్క విషయం - అయ్య పనికిరానివాడు కాదు. తన పనిలో ఏకాగ్రత ఉంది, పట్టుదల ఉంది. చేస్తున్న పనిని ఎప్పుడూ సగంలో వదిలేసి రాడు. అందుకే చాలా దూరం చీకటితో నడిచి, తెల్లవారేసరికి ఇంటికి చేరుకుంటాడు అనుకున్నాను. ఇదివరకటిలా కొంచెం కాదు, చాలా ఎక్కువ ఆకు తెచ్చాడు.

నేనూ, అక్క, అమ్మ ఈతాకులు తెచ్చి పదేసి రెమ్మల చొప్పున చాలా కట్టలు కట్టాం. ఒక్కో కట్ట అయ్య అర్ధరూపాయికి అమ్ముతాడు. ఇవాళ సుమారు ముప్పై రూపాయలన్నా రావచ్చు అనుకున్నాను.

అయ్య ఆ కట్టలు పట్టుకుని ఇల్లు దాటుతుంటే, "ఇదిగో! నువు బేగి ఇంటికి రా! ఇంటికాడ ఏటీ నేదు. నంటి దాయి రెండ్రోజులై గెంజి నీళ్లు లేక ఇలయిల్లాడిపోత ఉంది!" అమ్మ కొంచెం హెచ్చరికగా చెప్పింది.

అయ్య మాట్లాడకుండా గుమ్మం దిగిపోయాడు.

అంతే!

గంటయింది.

అయ్య తిరిగి రాలేదు.

రెండు, మూడు, నాలుగు గంటలు దాటింది.


అయ్య రానేలేదు.

నేను వీథిలో కూర్చున్నాను. అమ్మ అక్క ఇంట్లో ఒక మూల చింకి గుడ్డలు పరుచుకుని, ఆకలి వేసినప్పుడల్లా నీళ్లు తాగుతూ బోర్లా పడుకుండిపోయారు.

నా కాకలిగా ఉంది. ఆ ఆకలితో కోపంగానూ ఉంది. ఆ కోపంలో నా కళ్లు నిప్పు కణాలైపోతున్నాయి.

ఒక్కసారి లేచాను. అయ్య కోసం వెతకాలనే ప్రయత్నంలో ఊళ్లోకి వెళ్దామనుకున్నాను.

అంతకుముందు అక్కే అలా ఊళ్లోకి వెళ్లి అయ్యని వెతికి ఇంటికి తెచ్చేది. ఈమధ్య అక్కను అమ్మ బయట కెళ్లనివ్వడంలేదు. కారణం ఊళ్లో చాలామంది కుర్రాళ్లకి అక్క యవ్వనం మీద కన్నుందట. ఆ పోకిరీ వెధవలు అక్కను ఏదేదో




చేసేస్తారట। అందుకని అమ్మ ప్రతి విషయానికీ నన్నే పంపిస్తోంది.

నేను రెండడుగులు ముందుకు నడిచాను.

ఒక్కసారి కళ్ళు చీకట్లు కమ్మినట్లయినాయి. ఆ క్షణంలో ఏదో ఒకటి తినాలనిపించింది. ఏమీ లేకపోతే చిన్న పచ్చిమిరపకాయన్నా కొరికి, ఇన్ని నీళ్ళు తాగాలనిపించింది. శరీరం తేలికైపోతున్నట్టూ, కాళ్ళు పీకుతున్నట్టూ, మాట పడిపోయినట్టూ అనిపించింది. భయంతో చెమటలు పోశాయి. ఈ విషయం అమ్మకి చెప్తే?

"పర్లేదులే, అయ్యొస్తే అన్నం ఒండుతాను. ఇంత కూడు తింటే అన్నీ తగ్గిపోతాయి!" అని మళ్లీ పడుకుండిపోయింది.

మనుమలకున్న అన్ని జబ్బులకూ వేల రకాల మందు లుంటే, అమ్మ మాత్రం నా విషయంలో ఒకే మందు చెప్తుంది - అదే అన్నం।

అన్నం తింటే ఏ.రోగం రాదని అమ్మ నమ్మకం. ఆకలికే అన్ని రోగాలూ ఉన్నట్టుంటాయని అమ్మ విశ్వాసం. అందుకే తేలిగ్గా అనేస్తుంది.

నేను మళ్లీ గడపలో ఒకచోట కూర్చుండిపోయాను.

ఓ రెండు నిముషాల తరువాత -

డక్కలక డక్కలక జణల్ జణల్ డక్కలక అనే శబ్దంతో అయిదారు డప్పులు దడదడ మోగుతున్నాయి. చుట్టూ జనం, మధ్యలో ఓ ఇద్దరు మనుషులు రెండు పొడవాటి వెదురు కర్రలతో హొరాహొరీగా పోట్లాడుకుంటూ గరిడీ చేస్తున్నారు. ఆ గరిడీ చూస్తున్న కొంతమంది యువకులు డప్పు శబ్దంతో సమానంగా ఈలలు వేస్తున్నారు. పిల్లలు కేరింతలు కొడుతున్నారు. ఆడవాళ్ళు గుడ్లప్పగించి చూస్తున్నారు. వారు క్రమంగా మా ఇంటిని దాటి వెళ్లిపోయారు. ఆ వెంటనే సన్నాయి మేళం మోత. ఆ ధ్వనికి లయగా మరో డప్పు. వారి చుట్టూ జనం. ఆ జనం మధ్యలో మగాళ్లంతా ఆడంగి వేషా లేసుకుని, ఆడవారి అలంకారాలన్నీ అమర్చుకుని, తలలో నెమలి పింఛాలు పెట్టుకుని, మెడలో రకరకాల పూసల దండలను వేసుకుని, పేడి ముఖాలతో చాకచక్యంగా కోయి డాన్సులు చేస్తున్నారు. ఆ డాన్సు చూస్తూ చాలామంది రూపాయి, రెండు రూపాయల నోట్లను వారి గుండెల మీద పిన్నీసులతో గుచ్చి, వారి బుగ్గల మీద చిటికెలు వేస్తూ కవ్విస్తున్నట్టు మాట్లాడుతున్నారు. ఆ మాటలకి వాళ్ళు ఒళ్ళు తిప్పుకుని వయ్యారాలు పోతున్నారు.

మరో అరగంటలో అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది. ఆ తరువాత అమ్మవారి గుడిలో ఊరు ఊరంతా పెద్ద సందడిగా భజనలు చేస్తూ, ఓ బిందెడు నీళ్లలో కొంచెం నూనె పోసి దానికి సరైన వత్తిని వేసి దీపం పెట్టి అమ్మవారి కోవెల దగ్గర ఉంచుతారు.

ఎవరికైనా, ఎప్పుడైనా ఆపద లొస్తే అవి పోవాలనే తాపత్రయంతో ఈ విధమైన దీపాలు పెడతామని మొక్కుకుంటారట। అందుకే వాటిని గండ దీపాలంటారు. తరువాత బెల్లం వేసిన పరమాన్నం, నానబెట్టిన పెసరపప్పూ, చలిమిడి, అరటిపళ్ళు, కొబ్బరికాయలే కాకుండా, జంతు బలులు కూడా అమ్మవారికి సమర్పిస్తారు. అక్కడ ఈ రకమైన దీపాలతో, ఇన్ని రకాల నైవేద్యాలతో అమ్మవారి కోవెల కిటకిటలాడుతుంది.

ఇవన్నీ నేను రెండు రోజుల ముందు అమ్మ చెప్తే విన్నాను.

"అయితే అయ్య తాగి రాకూడదని, ప్రతిరోజూ మన కింత అన్నం కలగాలనీ మొక్కుకుని అమ్మవారికి ఓ బిందె దీపం పెడదామా!" అన్నాను.

ఆ మాటలకు అమ్మ ఒకసారి పేలవంగా నవ్వి "ఓసి పిచ్చిదానా! మనను బాధపెట్టినోళ్లని నువ్వు నాశనమైపోతావురా! అంటే ఆడు ఐపోతన్నాడా? అవడంలేదు. అలాగే మన మొక్కూ అంతే! ఈ దీపాలకీ, ఈ మొక్కులకీ మన ఇల్లేం మారిపోదు. మన బతుకులు మనయే! అదంతా బమ!" అంది అమ్మ.

"ఆహా! మరైతే ఇదంతా ఎందుకు? ఇంత డబ్బు ఖర్చుపెట్టి, ఈ పండగ లెందుకు చేస్తున్నట్టు?" అన్నాను.



"మీ వయసెంతండి?" ఓ ప్రఖ్యాత సినీ నటిని ప్రశ్నించా డో విలేఖరి.

"ఇరవై సంవత్సరాలు" చెప్పింది.

"అదేమిటండీ పోయిన సంవత్సరం ముప్పై సంవత్సరా లన్నారు. మరి ఇప్పుడు ..."

"విజయానికి వయసుండదు కదా! ఎన్ని హిట్‌లు వస్తే అన్నిసంవత్సరాలు తగ్గుతుంది!" తాపీగా చెప్పింది సినీ నటి.

భూక్యా గోపీనాయక్ [చిలకలూరిపేట]

అమ్మ సమాధానం చెప్పలేదు. నన్నొక్క కసురు కసిరి బయటకు పొమ్మంది.

ఎందుకో ఆ ప్రశ్నకు మాత్రం నాకు సమాధానం కావాలనిపించింది. ఒకవేళ ఇదంతా అబద్ధమే అయితే ఏ పని చేసినా పాపం కూడా ఉండదు. కాబట్టి ఓ పని చేయాలి. నా కో ఆలోచన వచ్చి ఇలా అనుకున్నాను -

అంతే!

ఆ విషయం అమ్మకీ, అక్కకీ చెప్పలేదు.

మధ్యాహ్నం నాలుగు గంటలు దాటిపోయింది. మా ఇంటిముందు నుండి అమ్మవారి గుడివైపు జనం పడిపడిగా వెళ్తున్నారు. ఆ వెళ్తున్నవారిలో అయ్య కనిపిస్తాడేమో నన్న ఆశతో అందరి వైపూ చూస్తూ కూర్చున్నాను.

ఒకవేళ అయ్య వచ్చేస్తే, డబ్బులు తెస్తే ... ఇంట్లో ఇంత అన్నం వండితే - పట్టెడు మెతుకులు తిని ఆ పండుగలో తిరగాలనిపించింది. అప్పటివరకూ నన్ను పిచ్చిదాన్ని చేసిన ఆకలి చచ్చిపోయింది. దాని స్థానే ఆశ పెరిగింది. ఆ ఆశతో బలం వచ్చింది. ఆ బలంతోనే ఒక్కసారి లేచి నిలబడి ఇంట్లోకి చూశాను.

బయట అంతా అందంగా పండగ జరుగుతున్నా అమ్మ అక్క ఇంట్లో నుంచి బయటకు రాలేదు. ఇన్ని డప్పులు, ఇంత అలికిడి వారికి వినిపించడంలేదు, కనిపించడంలేదు. ఇందాకటిలాగే పట్టపగలు పిడుగు పడి చచ్చిన మనుషుల్లా, గోడకంటిన బల్లుల్లా నేల కరుచుకు పడుకున్నారు.

నిజమే, వాళ్లు అదృష్టవంతులు, తెలివైనవాళ్లు! పేస్తే ఆకలి వేస్తుంది. ఆ ఆకలికి మందు ఇంట్లో లేదు. అలాంటప్పుడు ఆలోచిస్తూనో, బాధపడుతూనో కూర్చునేకంటే, హాయిగా పడుకోవటమే మంచిది అని వారి అభిప్రాయం. నేను మాత్రం అలా పడుకోలేను. అలా అని ఆలోచించకుండానూ ఉండలేను.

వీథిలో ఒక్కసారి ఎవరో ఈల వేశారు.

నా ఆలోచనలు తెగి, నే నటు వైపు చూశాను.

ఓ ముసలాడు బాగా తాగి పిచ్చిగా

గెంతుతున్నాడు. అతగాడికి కొంతమంది, అకతాయి పిల్లలు రాళ్లతోనూ, పేడతోనూ కొడుతూ, బట్టలు పట్టుకుని లాగుతూ, ఈలలు వేస్తూ అల్లరి చేస్తున్నారు.

నాకు చాలా బాధనిపించింది.

అదీ నిజమే!

అలాంటి అమ్మవార్లూ, దేవుళ్లూ పిలిచీన వెంటనే వలికి వరాలిస్తే ఈ ప్రపంచంలో అనలు పేదవాళ్లనేవారే ఉండరు! ఎందుకంటే దేవుడి మీద ఎక్కువ నమ్మకం పెట్టుకున్నవారు పేదవారూ, నిరాశావరులూ!

పెద్దవాళ్లంతా బాగా డబ్బు గడించి, ఇది మా శక్తియుక్తులని పొగుడుకుంటూ, దేవుడూ, దయ్యం ఏమీ లేదని నిక్కచ్చిగా చెప్తారు. పేదవాడు మాత్రం ఆ మాటలకు చెంప లేసుకుని ఈ భక్తి అనే ఊబిలో పడి, ఆ నమ్మకంతోనే మొక్కులు మొక్కి అవి తీర్చే నిమిత్తం తన కష్టార్జితాన్ని పాడుచేసుకుని ' అర్థికంగా మరింత దిగజారిపోతాడు. ఆ దేవుడే కనుక ఉంటే ఆ పేదవాడిని మరింత పేదవాడిగా, ఎందుకు చేస్తాడు? కాబట్టి అమ్మ చెప్పినట్టు ఇదంతా వట్టి భ్రమ!

నిజానికి అందరికంటే తెలివైన వారూ పేదవాళ్లే! అందరికంటే నంస్కారవంతులూ దరిద్రులే!

నా అలోచనకు నాకే నవ్వొచ్చింది. ఇందాక ఇలాగే అలోచిస్తుంటే ఓ వని చెయ్యాలనిపించింది. అది మళ్లీ ఇవ్పుడు జ్ఞావకాని కొచ్చింది.

కానీ ఎలా?

ఆ వని చెయ్యాలంటే అమ్మవారి గుడి కెళ్లాలి. అందుకు కడుపులో ఆకలి బాధ కొంచెం తగ్గాలి.

బయట బాగా చీకటి వడిపోయింది. అమ్మవారు ఊరేగి గుడికి చేరుకుంటోంది.

ఊరంతా జిలుగు వెలుగులతో దేదీవ్యమానంగా ఉంది. ఊరివారు తరిమికొట్టబడిన చీకటంతా మా ఇంట్లోకే చేరిపోయినట్టుంది. నే నెక్కడున్నానో, అమ్మ అక్క ఎక్కడున్నారో అనలు కనిపించటంలేదు.

ఒకవైపు అయ్య రాలేదన్న అనంతృప్తి, మరో వైపు ఆకలి! ఇంకో వక్క అమ్మ అక్క వడుకున్న తీరు నన్ను పిచ్చిదాన్ని చేశాయి.

అంతే!

నాలో ఆవేశం పెరిగింది. ఆ ఆవేశంలో బలం వచ్చింది. ఆ బలంతోనే అమ్మవారి గుడివైపు వరుగెత్తాను.

ఓ వది నిముషాల తరువాత -

అయానంతో రొవ్పుతున్న నేను గుడిలో ఒక చోట కూర్చుండిపోయాను.

అక్కడ చాలామంది ఆడవాళ్లు అమ్మవారి విగ్రహం ముందు రకరకాల ఫలహారాలు పెట్టి ఏవో భజనలు చేస్తున్నారు. మరికొందరు నాలుకను నోటితో తిప్పి [ఉలాలు] పోస్తున్నారు. మరికొందరు బిందె దీపాల దగ్గర కూర్చుని హారతులు వడుతున్నారు.

సరిగ్గా అవ్పుడే ఓ ఇత్తడి తపేళాతో బెల్లం వరమాన్నం కనిపించింది.

నా నోరూరిపోయింది. వెంటనే అక్కడే కూర్చుని ముద్దకి ముద్ద తినెయ్యాలనిపించింది. కానీ అమ్మా అక్క గుర్తుకొచ్చారు. పావం, నా గుండె జాలితో నిండిపోయింది. అందుకే మొత్తం వరమాన్నం ఎలాగోలా ఇంటికి పట్టుకెళ్లిపోవాలనిపించింది.

అయిదు నిముషాల తరువాత. నేను ఒక్క ఉదుటున బయటకు వెళ్లిపోతుంటే, "దొంగ! దొంగ!" అనే కేకలతో నన్ను చాలామంది చుట్టుముట్టేశారు. కొందరప్పుడే నా మీద చెయ్యి చేసుకున్నారు.

నేను ఏడుపు లంకించుకున్నాను. భయంతో కేకలు వేశాను. వాళ్ల కవేవీ వినిపించడంలేదులా ఉంది. నా వీపు మీద, భుజాల మీద, బుగ్గల మీద పిడిగుద్దులు గుద్దుతున్నారు.

అంతే!

నా చేతిలో ఉన్న తపేళా కింద వడిపోయింది. ఆ తరువాత ఆ వరమాన్నాన్ని కుక్క తినేస్తోంది. ఆ కుక్కను ఎవరూ తరమలేదు. కనీసం కసురుకోలేదు. నన్ను మాత్రం ఇంకా తిడుతూనే, కొడుతూనే ఉన్నారు.

అవ్పు డనిపించింది. ఆ కుక్క కంటే పేదవారి బతుకులు హీనమని!

నేను పారిపోతుంటే, నరిగ్గా అవ్పుడే వచ్చాడు మా అయ్య.

నన్ను చూసి, అందరికీ తప్పయిపోయిందని దండం పెట్టి న న్నెత్తుకుని ఇంట్లో వడేశాడు.

మా అమ్మ అక్క ఒక్కసారి నన్ను చూసి బావురుమని ఏడ్చారు.

"ఏటయినాది?" మా అమ్మ అయ్యని ఆందోళనగా అడుగుతూనే ఉంది.

"ఇది అమ్మోరి గుడికాడ వరమాణ్ణం దొంగలాడేసినాది! అలంతా దీనిని సితకబాదీసినారు. నాను గనక ఆ ఏలకి అక్కడి కెళ్లకపోతే దిక్కుమాలినదాయి నచ్చూరుకుణ్ణు!"

"ఔనే గుంటకాన! అమ్మోరంటే ఏటనుకున్నవ్? ఆ తల్లి దయుంటే మనవంతా నల్లగా ఉంతాం. ఊరంతా యియ్యేల వండగ చేనుకుంటుంటే నువు వరమాణ్ణం దొంగలాడతావా? ఈ వండగ చేస్తున్నోళ్లు నన్నూ నందా అడిగితే ఓ వదేను రూపాయి లిచ్చీసినాను తెలుసా?!" ఇంకా ఏదో చెప్తున్నాడు అయ్య.

"తూ! నీ జిమ్మడ! ను వా మాట సెప్పడానికి సిగ్గు నేదూ! అమ్మోరట! అమ్మోరు! అందరూ వొందలుకి వొందలు పేదోళ్ల కాడ నందాలెత్తి తాగి తందనా లాడ్డానికి కర్చెట్టేసినారు. మూగ జీవుల్ని నరికేసినారు. ప్రాణం లేని ఓ బొమ్మకి వలారా లెట్టినారు. అందుకు ఆ బొమ్మ నంతోషించి మీ కట్టాలు గట్టెక్కించేస్తాదా?

**భాష**

ఎడిటర్ : ఈ రచన ఎక్కడో చదివినట్టుందండీ! కానీ ఎక్కడ చదివానో గుర్తు రావడంలేదు.

గోపి : ఇటాలియన్ భాష తెలుసా మీకు?

ఎడిటర్ : తెలియదు.

గోపి : అయితే గ్యారంటీగా చదివి ఉండరులెండి!

ఎం. నర్సింహారావు [హైదరాబాదు]

"నువ్వొట్టి వనికిమాలినోడివి!

"ఇంట్లో నీ కూతుళ్లూ, నీ పెళ్లాం కడుపు మంటతో సీకట్లో తొంగుంటే నువ్వు అమ్మోరి నంబరానికి నందాలు కడతావా! అన లింతకూ నీకు తెలి వుందా?

"ఇంతమంది జనం ఓ బొమ్మకాడ దీపా లెట్టి తినని ఆ మట్టి దిమ్మకాడ వరమాణ్ణాలు వడ్డించినారే, అదే ఓ పేదోడి గుడిసెలో దీపం ఎట్టి, ఆ పేదోడి కడుపు కింత అన్నం పెడితే జీవితాంతం ఆల పేరు సెప్పుకున్నే!

"అలా ఎవరూ సెయ్యరు.

"నాను - ఎవురి కేటి బాధ?

"ఆ ఇంటి మొగోడు నవ్వడంలేదుగా!

"నువ్వూ ఉన్నావు, ఎందుకూ నచ్చినోడితో నమానమే!

"అనలు పెతి మొగోడు తను కట్టబడి, తన కట్టంతో బతుకుతున్న తనవాళ్లకింత కూడు, గుడ్డ, దివ్వె ఎడితే, ఇదిగో ఇలాంటి వండుగలు సేసి అమ్మోరి కరుణ కోసం ఎదురుసూడ నవునరుం నేదు!

"పావం పిచ్చి దాయి! నీకు లేని గేనం ఆ పిల్లకుంది కనుక ఆకలితో మాడిపోతున్న మాకు ఇంత వరమాణ్ణం తేవాలని ఈ వని సేసినాది. అందుకు అందరూ జాలివడినారా? తిరిగి తన్నినారు. అలాంటి వరిస్తితి ఒచ్చినందుకు, ఆ పిల్ల అంత సెమవడి ఈ వని సేసినందుకు కన్న తండ్రివైన నువు సిగ్గుతో నచ్చిపోవల్సింది. అయినా బతికినావు!

"అన లందరూ తిండి లేకే ఏ తప్పన్నా సేస్తారు.

"ఆకలి కోనం నాను నిన్నూ అమ్మోరినీ తిట్టినాను!

"ఆకలి కోనం నీ పెద్ద కూతురు ఎబిసారం సెయ్యాలని సూసినాది.

"ఆకలి కోనం నీ సిన్న కూతురు దొంగైనాది. ఇవి సాలదా!

"నువు రాచ్చనుడివి! పాపిష్టోడివి!

"కానీ డబ్బులు గడిస్తూ నీ మెడకాయ మీదున్న మమ్మల్ని ఆకలి సావులకు గురిసేస్తున్న నీలాంటోడికి ఆ అమ్మోరు బలి గోరినా బాగుండేది.

"నరే,

"ను వెలాగూ మా అందరికీ ఇంత తిండెట్టలేవు. పోనీ మా ముగ్గురి పీకలన్నా పిసికేసి ఆ అమ్మోరి పాదాల కాడ వడేలాదూ! ఆ అమ్మోరు నీ వొక్కడికే సొర్గానికి తీసుకెలిపోద్ది? మమ్మల్ని వస్తులెట్టి ఆ అమ్మోరి జాతరికి నందా ఇచ్చినందుకు ఆ అమ్మ నీ అమాయకత్వానికి ఎలా నవ్వుతూ కూకున్నదో ఒక్కపాలి గుడికెళ్లి సూసిరా!" ఆవేశంతో రెచ్చిపోయింది అమ్మ.

మా అయ్యా కే మర్థమయిందో మరి,

ఒక్కసారి కళ్ల నీరు పెట్టుకుని, నన్ను అక్కనూ దగ్గరకు తీసుకుని, మా ఇద్దరి తలలూ ఆప్యాయంగా నిమిరి, జేబులో చెయ్యిపెట్టి ఐదు రూపాయల నోటూ, కొంత చిల్లర బయటకు తీసి మా అమ్మ వైపు చూశాడు.